మూడు గంటలొద్దు 24 గంటలు ముద్దు

మూడు గంటల విద్యుత్‌తో మూడు రోజులైనా మడి తడవదు

- పెద్ద మోటర్లతో రైతులపై రూ.లక్షకుపైగా ఆర్థిక భారం
- పటేల్, పట్వారీ వ్యవస్థకు కాంగ్రెస్ జీజం
- ధరణిని తీసేందుకు కాంగ్రెస్ నేతల కుట్ర
- కాంగ్రెస్ నేతల తీరుపై రైతుల ఆగ్రహం
- 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్‌కే మా మద్దతు
- రైతు వ్యతిరేకి కాంగ్రెస్ అంటున్న కర్షకులు



ఉమ్మడి రాష్ట్రంలో రైతులు పంటలు పండించుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. వరి నాటు వేసినప్పటి నుంచి నీటి తడులు పెట్టేందుకు ముప్పు తిప్పలు పడేవారు. విద్యుత్ సరిగా రాకపోవడం.. వచ్చినా లో వోల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోవడం.. అధిక లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం.. వాటిని బాగు చేయించుకోవడానికి అయకట్టు రైతులందరూ చందాలు వేసుకోవడం నిత్యకృత్యమయ్యేది. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సాగునీటి కష్టాలు తీర్చాలని 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం 24 గంటల విద్యుత్ అవసరం లేదని, 3 గంటలు చాలని సభలు, సమావేశాల్లో పదే పదే వల్లించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రెవెన్యూ పరిపాలనను గాడిలో పెట్టారు. భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు.. తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లపైసా ఖర్చు లేకుండా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ భూములు అమ్ముకోవడం, కొనుగోలు చేసుకోవడం కోసం సులభతరంగా మారింది.

– నిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నవంబర్ 22

కాంగ్రెసోళ్లు చేసిందేమీ లేదు

సిద్దిపేట రూరల్, నవంబర్ 22: కాంగ్రెసోళ్లు చేసిందేమీ లేదు. కరెంట్ వస్త లేదని కాంగ్రెసోళ్లు అంటుర్రు. తీగలను పట్టుకుంటే తెలుస్తది. 24 గంటల కరెంట్ రానేవట్టె.. పోవుడనేది లేదు. అబద్దాలు చెప్పుట్ల కాంగ్రెసోళ్ల నంబర్‌వన్ అయితుర్రు. మొన్నటిదాకా కరెంట్ రాదు అన్నరు..గిప్పుడు కరెంట్ వస్తుంటే వత్తనేలేదు అంటుర్రు. ఎక్కడెక్కడో కూసోని అంతా మాట్లాడుతుర్రు. ఊరుకు ఎవరూ వస్తలేరు. కాంగ్రెస్‌కు కొత్తగా రేవంత్ అనేటాయన ప్రెసిడెంట్ అయిండట. టీవీల్లో చూస్తున్నా. అన్ని అబద్దాలు మాట్లాడుతున్నాడు. కరెంట్ వస్తనే లేదు అంటడు. పుట్లకొద్ది వడ్లు పండుతున్నాయి. వట్టిగనే పండుతయ. వడ్లు కొనకుంటే అగో కేసీఆర్ కొంటలేడు అన్నరు. డిల్లీల ఉన్నోళ్లు దొడ్డు వడ్లు కొనమంటే కేసీఆర్ కొన్నుడా లేదా.. ఏదైనా చేయాలంటే కేసీఆర్‌తోనే అయితది. మాటలు చెప్పుటోళ్లు కాంగ్రెసోళ్లు.. గతంలో ఎట్లుండే కరెంట్ ఎప్పుడు వస్తుందో తెల్వకపోయేది. స్టార్టర్ ఒత్తితేనే తెలిసేది. గిప్పుడు స్టార్టర్ ఒత్తుడే పని లేదు. 24 గంటల కరెంట్ వస్తుంది. గిప్పుడు కరెంట్ షాక్ కొట్టే రోజులు పోయాయి. మోటర్ ఆన్ చేసి పచ్చినమంటే పాలం దిక్కు చూసుడే లేదు. పాలం అంతా పాసనంక మోటర్ బంజేస్తున్నం. కాంగ్రెస్ అంటేనే కరెంట్ కష్టాలు.. వాళ్లవి అన్ని ఉత్తమాటలు..తన్నుకునుడే వాళ్ల పని.. పని చేయరు. చేసేటోళ్లను బద్నాం చేస్తరు. ఇప్పుడు మాకేం ఇబ్బందులు లేవు. కరెంట్, నీళ్లు మస్తుగున్నాయి.

– గంగళ్ల బాలయ్య, రాంపూర్, సిద్దిపేట రూరల్

మూడు గంటల కరెంట్ ముచ్చటొద్దు..

మూడు గంటల కరెంట్ ముచ్చటొద్దు.. 10 హెచ్‌పీ మోటర్‌తో ఎవుసం చేయాలంటే చాలా కష్టం. రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడతారు. ఇప్పుడున్న కరెంట్ గిట్లనే ఇస్తే బాగుంటది.ఉన్నది చెడగొట్టుడెందుకు? 10 హెచ్‌పీ మోటర్లు పెట్టేందుకు బోరు, బావుల్లో నీళ్లు సరిగ్గా లేవు. కరెంట్ లోడు పెరుగుతది. కరెంట్ లోడుతో మోటర్లన్నీ కాలిపోతాయి. కాంగ్రెసోళ్లకు ఎన్నికలు రాగానే రైతులు గుర్తుకొస్తారు. ఇప్పుడి వరకు రైతులను పట్టించుకోలేదు. వ్యవసాయరంగానికి మూడు గంటల కరెంట్ ఇస్తే మస్త్ అంటుర్రు. గీళ్లు జేయంగా ఎవుసం కొత్తగా నేర్వాలి.ట్రాన్స్‌ఫార్మర్లు కాలుడు బంద్ అయి చాలా సంవత్సరాలు అయ్యింది. కాంగ్రెసోళ్లను నమ్మి ఓటేస్తే మళ్లీ కాలిన ట్రాన్స్‌ఫార్మర్లను దించుడు, ఎక్కించుడు కథ మొదటికొస్తది.

– కాస సత్తయ్య, రైతు, దండుపల్లి, వర్గల్ మండలం

కాంగ్రెస్ పాలన యాదికిరొవొద్దు

కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ కరెంట్ కష్టాలే ..ఎవుసం చేయలేక తండాలను వదిలి కరీంనగర్‌కు కూలిపనికి పోయి బతికినం. అవ్వ, పిల్లలను తండాలో ఉంచి, మా వాళ్లను(బార్య)ను వెంట పెట్టుకొని ఉప్పర(మేస్త్రీ కింద కూలీగా) పనికి పోయ్యేది. ఆ కాంగ్రెసోళ్ల పాలన రోజులు యాదికి రావద్దు దేవుడా. తండాకు వచ్చి మళ్లీ పోయేటప్పుడు అవ్వ, పిల్లల ముఖం చూసి ఎడ్చుకుంటూ పోయేది. తండాల ఉండి ఎవుసం చేద్దాం అంటే కరెంట్ ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి ఉండేది.యాసంగి అయితే కరెంట్ సరిగ్గా రాకపోయేది. ఇక మోటర్లు కాలిపోవడం లేక ట్రాన్స్‌ఫార్మర్లుపేలిపోయేది. ఒకటా రెండా చెప్పడానికి అప్పుడున్న కరెంటు బాధలు. ఇప్పుడు కాంగ్రెసోళ్లు ఏదో కరెంట్ ముచ్చట చెప్పుతున్నారు. వద్దు, వద్దు వాళ్ల పాలన వద్దు, వాళ్ల కరెంట్ వద్దు.

– గుగులోతు రూప్‌సింగ్, రైతు, బోదరవాగుతండా (అక్కన్నపేట)

రైతుల గోస తీరింది

ఇప్పుడు రైతుల గోస తీరింది. ఎవుసం ఇబ్బంది లేదు. 24 గంటల కరెంట్ సక్రమంగా సరఫరా చేస్తున్నారు. పెరిగిన భూగర్భజలాలు, అవసరం మేరకు ఎరువులు దొరుకుతున్నాయి. అంతకు ముందు ఏమీ దొరకకపోయేవి. రైతుబంధు రైతుబీమా రైతులకు వరంగా మారాయి. ఎవుసం మొదలు పెట్టిన ప్పటి నుంచి వరి ధాన్యం కొనేవరకు ఇబ్బంది లేదు. ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు పోయేటోళ్లు కూడా ఆగిపోయిండ్రు.ఎవుసం దండుగ అన్నోళ్లకు బుద్ధిరావాలి. ఇప్పుడు ఎవుసం చాలామందికి ఉపాధినిస్తుంది. మంచిగ చదువుకున్నోళ్లు కూడా ఉద్యోగాలు వదిలిపెట్టి ఎవుసం చేస్తండ్రు. ముందు ముందు మరింత మంచిగ ఉంటది.

– మంద వెంకటస్వామి, రైతు, వెల్దండిపల్లి, కోహెడ మండలం

రేవంత్‌రెడ్డికి ఎవుసం తెలువదు

రైతుల జోలికొస్తే ఎన్నటి ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడతది. రేవంత్‌రెడ్డికి ఎవుసం గురించి ఏమీ తెల్వదు. ఆయన ఎలా మాట్లాడుతుండో అర్థం కావడం లేదు. మూడు గంటల కరెంట్‌తో నారుమడి కూడా పారదు. 24గంటల కరెంట్ ఇస్తేనే రైతులకు మేలు జరుగుతది. పదేండ్ల కింద ఎకరం పొలం పారితే ఇప్పుడు నాలుగు ఎకరాల పొలం పారుతుంది. రైతులు ఇప్పుడిప్పుడే నిమ్మలంగా ఉంటుండ్రు. మళ్లీ రైతులను ఇబ్బందులు పెట్టేందుకు మూడు గంటల కరెంట్, 10హెచ్‌పీ మోటర్లని గాయిగాయి చేస్తుండ్రు.ఎవ్వసానికి 24గంటల కరెంట్ కావాల్సిందే. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతే రైతులకు 24గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, పంటలకు మద్దతు ధర, అందుబాటులో ఎరువులు, విత్తనాలు దొరుకుతున్నాయి. రైతులకు ఇంతమంచి సౌలత్‌లు చేస్తున్న సీఎం కేసీఆర్ వెంటనే రైతులు ఉంటారు.

– మేక ఉమామహేశ్వర్, రైతు, గాగిళ్లాపూర్, మద్దూరు మండలం

10 హెచ్‌పీ మోటర్లతో ఎవుసం ఎట్లా చేస్తం

10 హెచ్‌పీ మోటర్లతో ఎవుసం ఎట్లా చేస్తం. మూడు గంటల కరెంట్‌తో ఎవుసం చేయడం కష్టమే.. కాంగ్రెసోళ్లు చెప్పినట్టు టెన్ హెచ్‌పీ మోటర్లు పెడితే ఎంత కరెంట్ కాలుతది. బిల్లు ఎంత వస్తది.. ఎవలు కట్టాలే. కాంగ్రెస్ నాయకులు చెప్పిన లెక్క చెరువులో పది ఆస్పర్ల మోటర్ పెడితేనే నీళ్లు దానికి అందుతాయి కానీ మోటర్ కొనడానికే చాలా పైసలు కావాలే.. గీళ్లు ఎప్పుడైనా ఎవుసం చేసిండ్రా..? చేయలేదా...? రైతులు ఉసురు పోసుకోనిసే రేవంత్‌రెడ్డి గిట్ల మాట్లాడుతున్నాడు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్‌తో రైతులు పండుగలాగా వ్యవసాయం చేసుకుంటున్నారు. – మొగుళ్ల బల్లం, రైతు, మిరుదొడ్డి

మూడు గంటల కరెంట్‌తో సేద్యం ఎలా?

మూడు గంటల కరెంట్‌తో సేద్యం ఎలా సాధ్యం.. ఎవుసం గురించి తెల్వని వ్యక్తులు మూడుగంటల కరెంట్ చాలని మాట్లాడుతున్నారు.. మూడు గంటలు కాదు 24 గంటల కరెంట్ ఇస్తే ఎవ్వసం సక్రమంగా సాగుతది. కేసీఆర్ సారు సక్కగా కరెంట్ ఇస్తుండు కాబట్టే పంటలు బాగా పండుతున్నాయి. కరెంట్ మూడుగంటలు ఇస్తే చాలంటున్న పార్టీల్లోని రైతులు కూడా నమ్మరు. గతంలో కరెంట్ సక్కగా రాక పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడ్డాము. ట్రాన్స్‌ఫార్మర్ల బాధ తప్పింది. రాత్రిపూట బావులకాడికి పోవుడు బంద్ అయ్యింది. సర్కారు ఇప్పుడు 24గంటల కరెంట్ ఇస్తేనే ఏవ్వసం మంచిగా చేసుకుంటున్నాం.మూడు గంటల పాటు కరెంట్ ఇస్తామంటున్న పార్టీకి రైతులు బుద్ధి చెప్పాలి. మరి.. సీఎం కేసీఆర్ పాలన ప్రారంభించినప్పటి నుంచి వానలు వస్తున్నాయి, పంటలు కూడా పండుతున్నాయి. రైతుల కుటుంబాలు సల్లగా ఉన్నాయి. రైతులు సంతోషంగా ఎవ్వసం చేసుకుంటుంటే తక్కువ కరెంట్ సాలు, ఎక్కువ ఎందుకు అనడం అంటే రైతులకు అన్యాయం చేయడమే.

– తొట్టె రాజకొమురయ్య, రైతు, అకునూరు, చేర్యాల

ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

ధరణి తెలంగాణ ప్రభుత్వం

ధరణితో భూములు భద్రం

ధరణితో రైతుల భూములకు భద్రత దక్కింది. గతంలో ఉన్న పట్వారీ వ్యవస్థ కారణంగా రైతులకు ఇబ్బందులు ఉండేవి. ఆ విధానంలో పైరవీకారులు, దళారులే రాజ్యమేశారు. పహణీ కోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేది. పైసలిస్తేనే రెవెన్యూ అధికారులు పనిచేసేది. ఒకరి భూమి మరోవ్యక్తి పేరు మీద తారుమారు చేశారు. పాత విధానం తీసుకొస్తే రైతుల ప్రమేయం లేకుండానే రికార్డుల్లో భూములు మరొకరి పేరుమీదికి మారిపోతాయి. దీంతో తరచూ భూ సమస్యలు, వివాదాలు జరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ధరణి పోర్టల్ ద్వారా భూ రికార్డులు తారుమారు కాకుండా పక్కగా ఉన్నాయి. రైతులకు ధరణి అండగా మారింది. ఈ విధానంలో తెలంగాణ సర్కారు అర్హులైన రైతులకు తమ భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించింది. ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలకు తావులేకుండా పోయింది. కాంగ్రెస్ నాయకులు ధరణి తీసేసి మళ్లీ పటేల్, పట్వారీ విధానం తీసుకొస్తామని చెప్పడం సరైంది కాదు.

– లింగయ్య, రైతు, బల్వంతాపూర్, దుబ్బాక

పక్కాగా భూముల రికార్డులు

ధరణి వల్ల వ్యవసాయ భూముల రికార్డులు పక్కాగా ఉన్నాయి. ఇప్పుడు ఎవరో వచ్చి మా భూముల కాగితాలు తారుమారు చేస్తారన్న భయం లేదు. ఇప్పుడు పక్కాగా రికార్డులు ధరణిలో నిక్షిప్తమయ్యాయి. ఇది రైతులకు ఒక వరం. గతంలో రికార్డుల మార్పు కోసం ఊరి పెద్దమనుషులు, చుట్టుపక్కల రైతులు, నాయకులు, పట్వారీలు, తహసీల్దారను బతిమాలి ఆఫీసుల చుట్టూ తిరగాలంటే రైతులకు చుక్కలు కనిపించేవి. ఇప్పుడు ఆ సమస్య లేదు. కొనుగోలు చేసినా, అమ్మినా తహసీల్ కార్యాలయంలోనే పనులు జరుగుతున్నాయి. తక్కువ ఖర్చుతో రికార్డుల్లో పేర్లు, భూముల వివరాలను సమోదు చేసుకోగలుగుతున్నాం. కేసీఆర్ మంచి పనిచేసిండు. కేసీఆర్ 24గంటల కరెంట్ ఇవ్వడం వల్ల రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ హయాంలో రాత్రి కరెంట్ వచ్చినప్పుడు మోటర్లు పెట్టడానికి వెళ్లి చాలా మంది రైతులు చనిపోయారు. ఇప్పుడు 24గంటల కరెంట్‌తో ఆ బాధ తప్పింది. – తిరుపతి రైతు, గజ్వేల్

ధరణిని తీసేస్తే రైతన్నకు నష్టమే

జగదేవ్‌పూర్, నవంబర్ 22: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తీసేస్తమంటుర్రు. ధరణిని తీసేస్తే మళ్లీ రైతులకు ఇబ్బందులు తప్పవు. గత ప్రభుత్వాల హయాంలో భూసమస్యల పరిష్కారం కోసం నెలలో వారం రోజులు తహసీల్ కార్యాలయం చుట్టూ తిరిగినా పనిఅయ్యేది కాదు. ఎవరి భూమి ఎవరికి ఎక్కిస్తరో తెల్వదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తరు అంటుర్రు.. అది వింటేనే భయమేస్తుంది. భూములు విక్రయించాలన్నా కొనాలన్నా అధికారులు, పైరవీకారులదే పెత్తనం నడుస్తది. పైసలు ఇచ్చినోళ్లకు మాత్రమే పని అయితది. భూమి కొన్నా రికార్డులకు పేరు ఎక్కుతదో లేదో తెల్వదు. ఎవరి భూమి ఎవరికి ఎక్కిస్తరో చెప్పరు. గతంలో భూ రికార్డులు తప్పుల తడకలు ఉన్నాయి. పాస్ బుక్కు రావాలన్నా పైసలు ఇయ్యాల్సి వచ్చేది. కానీ తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ భూముల లెక్కలు పక్కాగ వేశారు. భూ క్రయవిక్రయాలు అరగంటలో అయిపోయి పాస్ బుక్ వొస్తుంది. రిజిస్ట్రేషన్‌లో పైరవీకారులు, నాయకుల అవసరం లేదు. ధరణితో కొత్త పాస్‌బుక్ వచ్చి నిమ్మలంగా ఉంటుంది. ధరణిని తీసేసే పార్టీలకు ప్రజలే బుద్ధిచెబుతారు.

– గడ్డం కిష్టయ్య, రైతు, చాట్లపల్లి, జగదేవ్‌పూర్ మండలం

ధరణితో రంది తీరింది

ధరణితో భూసమస్యలు లేకుండా అయ్యాయి. ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పక్రియ నిమిషాల్లోనే పూర్తి అవుతుంది. పారదర్శకంగా సేవలు అందుతున్నాయి. అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేదు. అరగంటలోనే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పూర్తి చేసి పట్టా పాస్‌బుక్, రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్నారు. సమయం వృథా కాదు ఎవరి చుట్టూ తిరిగే పనిలేదు. ధరణి వచ్చిన తర్వాత రైతుబంధు, రైతు బీమా అందగా నిలుస్తున్నాయి. భూ సమస్యలకు ధరణితో మేలు జరుగుతుంది. కాంగ్రెసోళ్లు ధరణి రద్దు చేస్తామని అంటుర్రు. కాంగ్రెస్ వస్తే రైతుల జీవితాలు ఆగమవుతాయి. మళ్లీ రైతులకు పాత రోజులే వస్తాయి. – నర్సయ్య, రైతు, గోపులాపూర్, నారాయణరావుపేట మండలం

ధరణి లేకుంటే దళారులదే రాజ్యం

ధరణి రాకముందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత కూడా మ్యూటేషన్ అయ్యే వరకు అమ్మిన రైతు పేరు మీదనే భూమి ఉండేది. గిట్లాంటి ఇబ్బందులు ఉండొద్దనే సీఎం కేసీఆర్ ధరణి తీసుకొచ్చారు. ధరణి వచ్చిన తర్వాత అమ్మిన రైతు భూమి కట్ అయ్యి కొన్న రైతుకు వొస్తుంది. మ్యుటేషన్ కోసం మళ్లీ దరఖాస్తు పెట్టనవసరం లేదు. ధరణిలో ఎక్కినంక భూమి భద్రంగా బ్యాంకులున్నట్లే. ఎవరికీ కూడా దాన్ని మార్చే అధికారం లేదు. రైతు బొటనవేలికే ఆ అవకాశం కలిపించుర్రు. సీఎం కేసీఆర్ సారు రైతులకు మేలు చేశారు. ధరణి వల్ల రైతులకు రైతుబంధు వొస్తుంది. గబుసంటి ధరణి తీసివేస్తమన్నళ్లోను కలలో కూడా నమ్మొద్దు.

–కాయిత రాంరెడ్డి, రైతు, బినాపూర్, కొమురవెల్లి మండలం

మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగుడు అయితది

ధరణిని తీసేస్తే మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగుడు అయితది. తండ్రినుంచి కొడుకుకు వారసత్వంగా వచ్చిన భూమికూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే రోజుల తరబడి అయ్యేది. వీఆర్వో, ఆర్ఐ, తహసీల్దార్ చుట్టూ మూడునెలలు తిరిగితే పాసు బుక్కు వచ్చింది. మళ్లీ ఇన్ని పైసలు ఇస్తేనే రైతులకు పాసుబుక్కు ఇచ్చేది. ఇప్పుడు ఆపరిస్థితి లేదు. ఐదునిమిషాల్లోపు తహసీల్ కార్యాలయంలో పనిచేస్తుండ్రు. భూమి పట్టా అయినట్టు కూడా కాగితం ఇచ్చిండ్రు. పాసుబుక్కు కూడా తొందరనే వచ్చింది. ధరణిని తీసేస్తే రైతులకు మళ్లీ ఇబ్బందులు తప్పవు.

– జంగ బుచ్చిరెడ్డి, రైతు, హుస్నాబాద్‌టౌన్